# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM

prajakshetram.in

సంపుటి - 01 | సంచిక - 259 | హైదరాబాద్ | బుధవారం | 05- 02 -2025 | పేజీలు - 6 | వెల.4/-



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459


# ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన

- వర్గీకరణ అమలుకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడి
- కమిషన్ నివేదిక మేరకు రిజర్వేషన్ల అమలు
- తనజీవితంలో చరిత్రలో నిలిచిచిపోయే రోజు
- అసెంబ్లీలో ప్రకటన చేసిన సిఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్,ఫిబ్రవరి4(ప్రజాక్షేత్రం:

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కోర్టు తీర్పు అమలు కోసం ఏకసభ్య కమిషన్ వేశామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన చేశారు. వర్గీకరణ చేయాలని ఏకసభ్య కమిషన్ సిఫారసు చేసింది. కమిషన్ పలు జిల్లాల్లో పర్యటించి సమగ్ర నివేదిక రూపొందించింది. నేరుగా ప్రజలను కలుసుకుని విజ్ఞప్తులు సేకరించింది. మరికొందరు కమిషన్‌కు ఆన్‌లైన్ ద్వారా విజ్ఞప్తులు అందించారు. 82 రోజుల్లో కమిషన్ తన నివేదికను అందించింది. 15 శాతం ఎస్సీ రిజర్వేషన్లను 3 గ్రూపులకు పంచుతూ కమిషన్ సిఫారసు చేసింది. ఎస్సీల్లో మొత్తం 59 ఉప కులాలను గ్రూప్-1, 2, 3గా వర్గీకరించాలని కమిషన్ సిఫారసు చేసింది.గ్రూప్-1లోని 15 ఉపకులాలకు 1 శాతం రిజర్వేషన్ (జనాభా 3.288 శాతం), గ్రూప్-2లోని 18 ఎస్సీ ఉపకులాలకు 9శాతం రిజర్వేషన్ (జనాభా 62.74 శాతం), గ్రూప్-3లోని 26 ఉప కులాలకు 5శాతం రిజర్వేషన్ (జనాభా 33.963శాతం) కల్పించాలని వర్గీకరణ కమిషన్ తన నివేదికలో పేర్కొంది. ఎస్సీ కులాల గ్రూప్‌లకు రోస్టర్ పాయింట్లు, క్రిమిలేయర్ విధానాన్ని కూడా అమలు చేయాలని కమిషన్ సిఫారసు చేసింది. ఎస్సీ వర్గీకరణ, కులగణన.. నా రాజకీయ జీవితంలో అత్యంత సంతృప్తినిచ్చిన అంశాలు. నా రాజకీయ జీవితంలో ప్రత్యేకంగా మిగతా 2లో...

# కులగణన సర్వేపై సభలో వాడీవేడి చర్చ

- బిసిలకు పథకాల్లో లబ్ది చేకూర్చాలన్నదే లక్ష్యం
- పార్టీ పరంగా స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం
- విపక్ష పార్టీలు ఇందుకు సిద్ధంగా ఉన్నాయా చెప్పాలి
- దేశంలోనే తొలిసారిగా కులగణన సర్వే చేపట్టాం
- నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన సిఎం రేవంత్ రెడ్డి
- కులగణన సర్వేపై రాజకీయాలు చేయొద్దన్న మంత్రి పొన్నం ప్రభాకర్

2లో



# వికసిత భారత్ తమ ధృడసంకల్పం

- ఆ లక్ష్యం దిశగా పయనిస్తున్నాం
- రాష్ట్రపతి ప్రసంగంలో ఇదే స్పష్టం చేశాం
- రాబోయే 25 ఏళ్ల కాలానికి ప్రజల్లో విశ్వాసం పాదుకొల్పాం
- తప్పడు హామీలతో ప్రజలను మోసం చేయడం లేదు
- కొందరు సెల్ఫీలు దిగుతూ..అద్దాల మేడల్లో ఉంటారు
- ప్రతి రూపాయి గ్రామానికి చేరుకునేలా చూస్తున్నాం
- రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి మోడీ సమాధానం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి4(ప్రజాక్షేత్రం:

రాష్ట్రపతి ప్రసంగం 'వికసిత్ భారత్' లక్ష్యంపై దేశ ధృఢసంకల్పాన్ని పునరుద్ఘాటించిందని ప్రధాని మోడీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని, మరోసారి తమ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద మిగతా 2లో...

# ఎంఎంటీఎస్ ప్రయాణికులకు గుడ్‌న్యూస్

హైదరాబాద్,ఫిబ్రవరి4(ప్రజాక్షేత్రం:



ప్రయాణికులకు దక్షిమ మధ్య రైల్వే ఓ గుడ్‌న్యూస్ చెప్పింది. ఇప్పటికే చర్లపల్లి నుంచి పలు రైళ్లు నడుస్తుం డగా.. త్వరలో ఎంఎంటీఎస్ సర్వీస్‌లను మరింత పెంచ నున్నట్టు సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ ప్రకటించారు. ప్రస్తుతం చర్లపల్లి నుంచి ఒక ఎంఎంటీస్ నడుస్తుండగా.. మరో 4, 5 నెలల్లో ఈ సర్వీసులను మరిన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళికలు చేస్తున్నా మన్నారు. సికింద్రాబాద్ - గుంటూరు మిగతా 2లో..

# అంతరిక్షంలోనే చిక్కుకున్న సునీతా విలియమ్స్



- భూమ్మీదకు తెచ్చే ప్రయత్నంలో మరింత ఆలస్యం

న్యూమార్క్,ఫిబ్రవరి4(ప్రజాక్షేత్రం:

జీరో గ్రావిటీ వద్ద కొన్ని నెలలుగా తేలియాడుతుండటంతో నేలపై నడిచిన అనుభూతిని గుర్తు తెచ్చుకోలేకపోతున్నానని సునీతా విలియమ్స్ ఇటీవలచెప్పారు. ఆమె ఆరోగ్యం కూడా విషమించిందన్న వార్తలు వచ్చాయి. ఆమెను తిరిగి భూమి మీదకు రప్పించే ప్రయత్నాలపై మిగతా 2లో..

# టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలకు మార్గం సుగమం




హైదరాబాద్,ఫిబ్రవరి4(ప్రజాక్షేత్రం:

తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ప్రారంభమైంది. కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై చర్చ మొదలైంది. సామాజిక, ఆర్థిక సర్వే నివేదికలు ఉభయసభల ముందుకు తీసుకొచ్చింది ప్రభుత్వం. తెలంగాణ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కులగణన రిపోర్ట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, కులసర్వే నివేదిక సమగ్ర ఇంటింటి కులసర్వే నిర్వహించాలని 2024 ఫిబ్రవరిలో ప్రభుత్వ నిర్ణయం తీసుకుందన్నారు. బీసీ లెక్కలు తేల్చి వారికి అవకాశాలు కల్పిస్తామని రాహుల్ గాంధీ పాదయాత్రలో హామీ ఇచ్చారని.. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం మేము కుల గణన చేపట్టామన్నారు. మంత్రి ఉత్తమ్ నేతృత్వంలో కమిటీ వేసి ప్రక్రియను ముందుకు తీసుకువెళ్ళామని తెలిపారు. కర్నాటక, బిహార్ సహా వివిధ సర్వేలను అధ్యయనం చేశామని తెలిపారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం సర్వే చేపట్టామని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా ఈ సర్వేను నిర్వహించామన్నారు. సర్వేల తయారీలో వివిధ సంఘాలు, మేధావుల అభిప్రాయాలు తీసుకున్నామని.. 75 అంశాల ప్రాతిపదికగా సర్వేను నిర్వహించామని చెప్పారు. నవంబర్ 9 నుంచి 50 రోజుల పాటు సర్వే నిర్వహణ జరిగిందని తెలిపారు. తెలంగాణలో 1.12 కోట్ల కుటుంబాల సర్వే జరిగిందని వెల్లడించారు. పట్టణాల్లో మిగతా 2లో...

# యధాతథంగా పాతపన్ను విధానం

- రద్దు చేసే ఆలోచన లేదన్ననిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి4(ప్రజాక్షేత్రం:


యధాతథంగా పాతపన్ను విధానం ఉంటుందని, దానిని రద్దు చేసే ఆలోచన లేదని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన నేపథ్యంలో మిగతా 2లో...



# కుంభమేళా మృతుల సంఖ్యను దాస్తున్నారు

- లోక్‌సభలో అఖిలేశ్ యాదవ్ విమర్శలు
- దాయాల్సిన అవసరం లేదన్న ఎంపి హేమమాలిని

2లో



# వికసిత భారత్ తమ ధృడసంకల్పం

మెదటిపేజీ తరువాయి

తీర్మానానికి పద్నాలుగు సార్లు సమాధానం ఇచ్చే అదృష్ట్యాన్ని దేశ ప్రజలు తనకు ఇచ్చారని, ఇందుకు తాను ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్ల మెంటు లో రాష్ట్రపతి చేసిన ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి లోక్‌సభలో ప్రధాని సమాధానమిస్తూ, 'మనం 2025లో ఉన్నారు. ఒకరకంగా 21వ శాతాబ్దంలో 25 శాతం ముగిసిపోయింది. 20వ శతాబ్దంలో స్వాతంత్య్రం తరువాత, 21వ శతాబ్దంలో 25 ఏళ్లలో ఏం జరిగిందనేది కాలమే చెబుతుంది. రాష్ట్ర పతి ప్రసంగాన్ని జాగ్రత్తగా గమనిస్తే, రాబోయే 25 ఏళ్లలో, వికసిత్ భారత్ దిశగా ప్రజల్లో విశ్వాసం పాదుకొలపే దిశగా పనిచేయనున్నాం. వికసిత్ భారత్ లక్ష్యాన్ని రాష్ట్రపతి ప్రసంగం ప్రతిబింబించిం ది. సరికొత్త ధీమాను కల్పిస్తూ, సామాన్య ప్రజానీకానికి స్ఫూర్తిగా నిలిచిందని మోదీ అన్నారు. 'గరీబీ హటోవా' నినాదంపై మాట్లాడుతూ. ప్రభుత్వం తప్పుడు హామీలు ఇవ్వదని, ప్రజలకు నిజమైన అభివృద్ధిని అందిస్తుందని ప్రధాని అన్నారు. ఇంతవరకూ పేదలుకు 4 లక్షల గృహాలు ఇచ్చామని, గతంలో మహిళలు బహిర్భూమి సిస్టమ్ లేక అవస్థలు పడవారని, ఎవరైతే అన్ని సౌకర్యాలు ఉన్నారో వారికి ఇలాంటి అవసరాలు అర్థం కావని పరోక్షంగా ప్రతిపక్ష కాంగ్రెస్‌కు చురకలు వేశారు. పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించామని అన్నారు. గత ఐదు దశాబ్దాలుగా 2కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేశామని చెప్పారు. అంకితభావంతో పథకాలు అమలు చేసినప్పుడే ఇలాంటి మార్పు సంభవమని అన్నారు. పేదల గురించి ఉత్తుత్తి హామీలు తాము ఇవ్వమని, అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్పారు. పేదలు, సామాన్య ప్రజలు, మధ్యతరగతి సవాళ్లను అవగాహన చేసుకుని, వాటిని అధిగమించేలా చేసేందుకు కట్టుబడి ఉంటామని చెప్పారు. 'ప్రజల సొమ్ము ప్రజల చేతికే' అనేది మా నినాదం. డిజిటల్ సాంకేతికత ద్వారా పారదర్శకత పెంచాం. పది కోట్ల నకిలీ ఖాతాలను గుర్తించి తొలగించాం. ఇథనాల్ బ్లెండింగ్ ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేశాం. గతంలో తరచూ రూ.లక్షల కోట్ల అవినీతిపై రోజూ వార్తలు వచ్చేవి. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలే లేవు. మా హయాంలో మౌలిక వసతుల కల్పనపై భారీగా వెచ్చించాం. కేంద్రంలో పదేళ్లుగా అవినీతి లేకపోవడంతో జనం లాభపడ్డారు. ఆయుష్మాన్ భారత్, జన్ ఔషధి కేంద్రాల ఏర్పాటుతో రోగులకు ఎంతో మేలు జరిగిందన్నారు. మా హయాంలో ప్రతి రూపాయిని ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నాం. ప్రజల డబ్బును మేం అద్దాల మేడలు నిర్మించడానికి ఉపయోగించలేదు.. దేశాభివృద్ధికి వినియోగించాం. ప్రపంచ గేమింగ్ రాజధానిగా భారత్ తయారవుతోంది. మే అధికారంలోకి రాకముందు ఎల్‌ఈడీ బల్బు ధర రూ.400 ఉండేది. మా ప్రభుత్వం రాగానే ఎల్‌ఈడీ బల్బును రూ.40కే పంపిణీ చేశాం. దీని ద్వారా దేశ ప్రజలకు రూ.20వేల కోట్లు ఆదా అయింది. మా పాలన బాగుండటం వల్లే మళ్లీ గెలుస్తున్నాం. హరియాణాలో మూడోసారి అధికారంలోకి వచ్చాం. మహారాష్ట్రలోనూ తిరిగి అధికారంలోకి వచ్చాం'అని ప్రధాని వివరించారు. అలాగే ప్రధాని తన ప్రసంగంలో రాహుల్ గాంధీ, కేజ్రీవాల్‌పై పరోక్ష విమర్శలు గుప్పించారు. రాష్ట్రపతి ప్రసంగం బోరింగ్‌గా ఉందంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పరోక్షను ప్రస్తావిస్తూ, పేదల గుడిసెల్లో ఫోటో సెషన్లతో సరదాగా గడిపేవారికి పార్లమెంటులో పేదల గురించి మాట్లాడుతూ చేసే ప్రసంగాలు బోర్‌గానే ఉంటాయని అన్నారు. కొందరు నాయకులు విలాసవంతమైన షవర్లు కోరుకుంటారని, తమ ప్రభుత్వం మాత్రం ప్రతి ఇంటికి నీళ్లు ఇవ్వడంపై దృష్టిసారిస్తుందని కేజ్రీవాల్ విలాసవంతమైన శీష్ మహల్ పై పరోక్ష విమర్శలు గుప్పించారు. ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామలకు 16 పైసలే చేరుతోందని గతంలో ఒక ప్రధాని వాపోయారని, ఢిల్లీ నుంచి గల్లీ వరకూ అప్పట్లో అదే పరిస్థితి ఉండేదని ప్రధాని అన్నారు. అయితే ఇప్పుడు ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామానికి రూపాయి అందుతోందని, నగదు బదిలీతో నేరుగా ప్రజలకే సొమ్ము అందుతోందని వివరించారు. ప్రధాని ప్రసంగిస్తున్నంత సేపు అధికారపక్షం సభ్యులు చప్పట్లతో అభినందించారు.

## టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలకు మార్గం సుగమం

మెదటిపేజీ తరువాయి

45.15 లక్షల కుటుంబాల్లో సర్వే జరుగగా.. గ్రామాల్లో 66.39 లక్షల కుటుంబాల్లో సర్వే జరిగిందన్నారు. కులసర్వే డేటాను సంక్షేమ విధానాల తయారీకి వాడుతామని సీఎం తెలిపారు. పకడ్బంధీగా కులగణన నిర్వహించామని.. ఇందు కోసం రూ.161 కోట్లు ఖర్చు చేసి సర్వే చేశామన్నారు. ఇది ఒక మోడల్ డాక్యుమెంట్‌గా పనిచేస్తుందని తెలిపారు. పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించేందుకు కేబినెట్ ఆమోదం తరువాత సభలో ప్రవేశపెట్టామన్నారు . విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ అవకాశాలు కల్పించడానికి సర్వే పని చేయాలన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వాన్ని అన్ని పార్టీలు అభినందించాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతీ గ్రామంలో, తండాల్లో ఎన్యూమరేటర్లు పకడ్బందీగా వివరాలు సేకరించారని తెలిపారు. ప్రతీ 150 ఇండ్లను ఒక యూనిట్‌గా గుర్తించి ఎన్యూ మరేటర్ల ను కేటాయించి వివరాలు సేకరించామని 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజులు కష్టపడి ఈ నివేదికను రూపొందించారని చెప్పారు. 56 శాతం ఉన్న బీసీలకు సముచిత గౌరవం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. దేశానికి ఆదర్శంగా నిలిచేలా నివేదికను రూపొందించడానికి కృషి చేసిన అందరికీ ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు.

### సర్వే లెక్కల ప్రకారం..

తెలంగాణలో ఎస్సీలు 17.43 శాతం, సర్వే ప్రకారం ఎస్సీలు 61, 84, 319 మంది, బీసీలు (ముస్లిం మైనార్టీ మినహా) 46.25 శాతం, బీసీలు (ముస్లిం మైనార్టీ మినహా) 1,64,09,179 మంది, ఎస్టీలు 37,05,929 మంది 10.45 శాతం. ముస్లిం మైనార్టీలు 44,57,012 మంది 12.55 శాతం. ముస్లిం మైనార్టీల్లో బీసీలు 35,76,588 మంది 10.08 శాతం. ముస్లిం మైనార్టీల్లో బీసీలు 8,80,424 మంది 2.48 శాతం. ఓసీలు 56,01,539, మంది 15.79 శాతం, ముస్లిం మైనార్టీలు మినహా ఓసీలు 47,21,115 మంది 13.31 శాతం, ఎస్టీలు 37,05,929 మంది 10.45 శాతం, ముస్లిం మైనారిటీ ఓసీలు 8,80,242 మంది 2.48 శాతం ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన

మెదటిపేజీ తరువాయి

గుర్తుండి పోతుందని సిఎం రేవంత్ అన్నారు. ఎందరో ముఖ్యమంత్రులకు రాని అవకాశం నాకు వచ్చింది. చాలా రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఓటు బ్యాంకుగా చూశాయి తప్ప.. ఆ సమస్యకు శాశ్వ త పరిష్కారం చూపించే ప్రయత్నం చేయలేదు. అందుకే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడం ద్వారా సమాజంలో తరతరాలుగా నిర్లక్ష్యానికి, దోపిడీకి గురైన వారికి న్యాయం చేయాలని సంకల్పించాం. వర్గీకరణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరుతున్నా అని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. 30, 40 ఏళ్ల నాటి ఆకాంక్ష నేడు సాకారం అవుతోందని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఎస్సీ వర్గీకరణ వల్ల కొందరిలో భయం, అభద్రతాభావం కలుగుతోంది. వర్గీకరణ వల్ల ఎవరి ప్రయోజనాలకు విఘాతం కలగదు. అంటరానితనం అనేది ప్రపంచం అంతటా ఉంది. ఎంత చదువుకున్నా.. ఎంత ఎదిగినా.. ఎక్కడో ఒకచోట వివక్ష ఎదుర్కోవాల్సి వస్తుంది. గాంధీజీ, అంబేద్కర్ వంటి మహనీయులకు కూడా వివక్ష తప్పలేదు. సామాజిక న్యాయం ఎక్కువగా కల్పించింది కాంగ్రెస్ పార్టీయే. 50 ఏళ్ల క్రితమే దళితనేత దామోదరం సంజీవయ్యను ఉమ్మడి రాష్ట్రానికి సీఎంను చేసింది కాంగ్రెస్ పార్టీ. జగ్జీవన్‌రామ్, దామోదరం సంజీవయ్య వంటి వారికి ఉన్నత పదవులు ఇచ్చింది. సామాజిక ఫలాలు అందరికీ అందాలనేది కాంగ్రెస్ పార్టీ తపన. ఎస్సీ వర్గీకరణ నిర్ణయం రాజకీయ కారణాలతో తీసుకోలేదు. క్షేత్ర స్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసి తీసుకున్న నిర్ణయం ఇది. ప్రభుత్వానికి సంబంధం లేకుడా కమిషన్ అధ్యయనం చేసి నివేదిక ఇచ్చింది. ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఉంటుందని ఏఐసీసీ ఎప్పుడో చెప్పిందని పేర్కొన్నారు. 30 ఏండ్ల ఉద్యమానికి ఈ రోజు పరిష్కారం దొరికిందని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఎస్సీ వర్గీకరణ రిపోర్ట్ పై అసెంబ్లీలో తీర్మానం సందర్భంగా మాట్లాడిన ఆయన.. వర్గీకరణ ఏ వర్గానికి వ్యతిరేకం కాదన్నారు. సామాజిక న్యాయం అంబేద్కర్ కల అని చెప్పారు. ఇది మా ఏండ్ల నాటి కల అని అన్నారు. దేశంలో ఎస్సీలను ఏనాడు మనుషులుగా చూడలేదన్నారు. ఓ దళితున్ని పార్టీ అధ్యక్షుడిగా చేసింది కాంగ్రెస్ పార్టీనే అని కొనియాడారు.

## ఎంఎంటీఎస్ ప్రయాణికులకు గుడ్‌న్యూస్

మెదటిపేజీ తరువాయి

మార్గంలో డబ్లింగ్ పూర్తయితే మరికొన్ని రైళ్లు నడిపే వెసులుబాటు ఉంటుందని, మరో పక్క ఎక్స్ ప్రెస్ రైళ్లలోనూ జనరల్ బోగీల సంఖ్యను దశలవారీగా పెంచేందుకు పనులు సాగుతున్నాయని తెలిపారు. రైల్ నిలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్.. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పునరాభివృద్ధి పనుల నేపథ్యంలో 10 జతల రైళ్లను తరలించనున్నామని తెలిపారు. ఈ రైళ్లకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సర్వీసులుంటాయన్నారు. హైదరాబాద్ స్టేషన్, కాచిగూడ, సికింద్రాబాద్ స్టేషన్ పునరాభివృద్ధి పనులతో తలెత్తే ఒత్తిడిని తగ్గించేందుకు మరిన్ని రైళ్లను చర్లపల్లి నుంచి నడపాలని నిర్ణయించామని చెప్పారు. ప్రయాణికుల డిమాండ్ కు అనుగుణంగా చర్లపల్లి నుంచి మరిన్ని ఎంఎంటీఎస్ లు నడుపుతామని స్పష్టం చేశారు. చార్మినార్, గోరఖ్ పూర్ ఎక్స్ ప్రెస్‌లను మార్చి నుంచి నడుపుతామని, మే నెలాఖరుకల్లా మరో 8 జతల రైళ్లను నడిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని జైన్ చెప్పారు. ఘట్ కేసర్ – యాదాద్రి ఎంఎంటీఎస్ లైన్ కోసం రూ.650 కోట్లు ఖర్చవుతుందని, దీనికి సంబంధించిన డీపీ ఆర్ ఇప్పటికే సిద్ధం చేశామని జైన్ అన్నారు. త్వరలో ఈ పనులు ప్రారంభ మవుతాయని చెప్పారు. ఎంఎంటీఎస్ రెండో దశకు సంబంధించి, తెలంగాణ ప్రభుత్వం రూ.491 కోట్లు బకాయి పడిందని తెలిపారు. ప్రస్తుతం మౌలాలి నుంచి ఘట్‌కేసర్ వరకు ఎంఎంటీఎస్ ట్రైన్లు అందు బాటులో ఉన్నాయి. అక్కడి నుంచి యాదగిరిగుట్టకు కొత్తగా మూడో లైను వేయాల్సి ఉంది. ఇది పూర్తయితే కేవలం రూ.20 ఛార్జీతో హైదరాబాద్ నుంచి యాదగిరి గుట్టకు చేరుకోవచ్చు. ఇక రాష్ట్రంలో చేపట్టిన అమృత్ స్టేషన్ల అభివృద్ధి పనులు వచ్చే ఏడాది చివరి వరకు పూర్తవుతాయ న్నారు. పింక్ బుక్‌ను పార్లమెంటులో ఇంకా ప్రవేశపెట్ట కపో వడం తో రైల్వే బడ్జెట్ కేటాయింపుల వివరాలను ఇప్పుడే వెల్లడించలేమని జైన్ చెప్పారు. ప్రాజెక్టులు, సర్వేలు, డీపీఆర్‌లు, సౌకర్యాలు వంటి అంశాలన్నీ పింక్ బుక్ లోనే ఉంటాయన్నారు. ఇక ఈసారి రైల్వే బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకు భారీగానే కేటాయింపులున్నా యి. ఏపీ కి రూ.9.417 కోట్లు, తెలంగాణకు రూ.5,337 కోట్లు కేటాయిం చామని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ క్రమంలోనే కాజీపేటలో రైల్వే ప్రొడక్షన్ యూనిట్ ఏర్పాటు చేస్తామన్నారు.

## ఇంటింటికి బిజెపి సభ్యత్వం నమోదు కార్యక్రమం



- మండల బిజెపి అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్
- మద్దూరు గ్రామంలో బిజెపి సభ్యత నమోదు కార్యక్రమం
- బిజెపి గ్రామ నాయకులు హేమచంద్ర, ఆవులయ్య

నంద్యాల జిల్లా,ఫిబ్రవరి 04 (ప్రజాక్షేత్రం):

నంద్యాల జిల్లా, పాములపాడు మండల పరిధిలోని మద్దూరు గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు రాయపాటి మురళీ మోహన్ అధ్యక్షతన మద్దూరు గ్రామ నాయకులు హేమచంద్ర, ఆవులయ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత నమోదు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం కావాలంటే బిజెపి సభ్యత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామ గ్రామాన బిజెపి సభ్యత్వ నమోదు జోరుగా జరగాలని. కార్యకర్తలకు ఏ సమస్య వచ్చిన పరిష్కరించుటకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని, ఆర్థికంగా, సామాజికంగా ఎదుగుదలకు ఎల్లప్పుడు ముందుంటుందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పార్టీకి కట్టుబడి ఉండాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటింటికి చేరే వేసే విధంగా కార్యకర్త పనిచేయాలని,పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు.

## కులగణన సర్వేపై సభలో వాడీవేడి చర్చ

హైదరాబాద్,ఫిబ్రవరి4(ప్రజాక్షేత్రం:

బిసి కులగణన సర్వేపై తెలంగాణ అసెంబ్లీలో వాడీ వేడి చర్చ జరిగింది. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు చేసిన ఆరోపణలను సీఎం రేవంత్‌రెడ్డి తిప్పికొట్టారు. భారాస నేతలు సర్వేలో ఎందుకు పాల్గొనలేదని నిలదీశారు. ఇలా పాల్గొనని నేతలకు సభలో మాట్లాడే అర్హత లేదన్నారు. వారికి మైక్ ఇవ్వొద్దని స్పీకర్‌ను కోరారు. 'కులగణన సర్వే 50 రోజులు జరిగితే .. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు పద్మారావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్‌నగర్ భాజపా ఎంపీ డీకే అరుణ సర్వేలో పాల్గొనలేదు. సర్వేలో భూమి వివరాలు చెప్పాలని ఫామ్‌లో ఒక కాలమ్ ఉంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఎవరూ సమాచారం ఇవ్వలేదు. 3.54 కోట్ల మంది సర్వేలో పాల్గొంటే.. ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరూ భూముల వివరాలు ఇచ్చారు. కానీ, భూముల వివరాలు అడగ్గానే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు భయపడి సర్వేలో పాల్గొనలేదు' అని అన్నారు. గత ప్రభుత్వం సమగ్రసర్వే నివేదికను ఎందుకు బయటపెట్టలేదో చెప్పాలన్నారు. దానిని పబ్లిక్డొమైన్‌లో ఎందుకు పెట్టలేదన్నారు. ఆనాడు అధికారికంగా అసెంబ్లో ఎందుకు పెట్టలేదని బిఆర్‌ఎస్‌ను నిలదీసారు. ఇదే సందర్భంలో రిజర్వేషన్లకు రాజ్యాంగ సవరణ అవసరం కనుక అసెంబ్లీలో తీర్మానం చేసినా లాభం లేదన్నారు. అందుకే పార్టీ పరంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పక్షాన బీసీలకు 42శాతం సీట్లు ఇస్తాం అని ప్రకటించారు. అన్ని పార్టీలు దీనికి కట్టుబడి ఉంటాయా అని ప్రశ్నించారు. రాజకీయాల్లో బీసీలకు మేం 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తాం. ఈ మేరకు పీసీసీ అధ్యక్షుడి నుంచి మాట తీసుకున్నా. అన్ని పార్టీలు బీసీలకు 42శాతం సీట్లు ఇవ్వాలి. కులగణన సర్వే డేటాను సంక్షేమ పథకాల విధానాల తయారీకి వాడతాం. 1931 నుంచి ప్రతి పదేళ్లకు ఓసారి జనగణన చేపట్టారు. 2014లో నరేంద్రమోదీ ప్రధాని అయిన తర్వాత ఇప్పటివరకు జనగణన జరగలేదు. 2021 నుంచి ఇప్పటి వరకు సర్వే చేయకుండా వదిలేశారు. దీనిపై బిజెపి నేతలు ప్రధాని మోడీపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదన్నారు. బలహీనవర్గాలకు వారి హక్కులు ఇవ్వడం భాజపాకు ఇష్టం లేదు. ప్రధాని మోదీ .. బలహీనవర్గాలకు ఏదైనా సాయం చేయాలనుకుంటే 2021లో లెక్కించాల్సిన జనాభాను ఇంతవరకు ఎందుకు చేయలేదని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కులగణన సర్వే నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నివేదికలోని అంశాలను సీఎం వివరించారు. 'రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కులగణన సర్వే చేయాలని ఫిబ్రవరి 2024లో నిర్ణయం తీసుకున్నాం. కర్ణాటక, బిహార్ సహా వివిధ రాష్ట్రాల్లో జరిగిన సర్వేలను క్షుణ్ణంగా అధ్యయనం చేశాం. సర్వే నిర్వహించే విధానాలపై వివిధ సంఘాలు, మేధావుల అభిప్రాయాలు తీసుకున్నాం. దాదాపు 50 రోజుల పాటు సర్వే జరిగింది. గ్రామాల్లో 66.39 లక్షల కుటుంబాలు, పట్టణాల్లో 45.15 లక్షల కుటుంబాల్లో సర్వే నిర్వహించాం. రాష్ట్రంలో మొత్తంగా 1.12 కోట్ల కుటుంబాల వివరాలు సర్వే చేశాం. సర్వే ప్రకారం ఎస్సీలు 61,84,319 (17.43 శాతం), బీసీలు (ముస్లిం మైనారిటీ మినహా) 1,64,09,179 (46.25 శాతం), ఎస్టీలు 37, 05,929 (10.45 శాతం), ముస్లిం మైనారిటీలు 44,57,012 (12.56 శాతం) మంది ఉన్నారు. ఈ నివేదికను సంక్షేమ విధానాల తయారీకి వినియోగిస్తాం.జనగణన కంటే పకడ్బందీగా కులగణన చేశాం. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటికీ స్టిక్కర్ అంటించాం. ఒక ఎన్యుమరేటర్ రోజుకు 10 ఇళ్లకంటే ఎక్కువ ఇళ్లలో సర్వే చేయలేదు. 8 పేజీలతో ఉన్న ప్రశ్నపత్రంలో సమగ్ర వివరాలు నమోదు చేశాం. 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజుల పాటు పనిచేసి డేటా క్రోడీకరించారు. మొత్తంగా రూ. 125 కోట్లు ఖర్చు చేసి సర్వే ద్వారా సమగ్ర వివరాలు సేకరించాం. మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సర్వే చేయించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సర్వే ఆధారంగా ఆయా కులాల వారికి న్యాయం చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సర్వే దేశానికే దిక్సూచిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. 'భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలకు ఈ సర్వే రోడ్‌మ్యాప్‌లా పనిచేస్తుంది. భావితరాలకు న్యాయం చేయడానికి సమగ్రంగా వివరాలు సేకరించాం. బలహీనవర్గాలకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఉంది. బీసీలకు న్యాయం చేసేందుకు చేపట్టాల్సిన పథకాలపై విపక్షాలు సూచనలు చేయాలి' అని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. అంతకుముందు సమగ్ర కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ హాల్లో సుమారు 2 గంటలపాటు క్యాబినెట్ భేటీ కొనసాగింది. ఈ నివేదికలను మధ్యాహ్నం 2 గంటలకు అసెంబ్లీలో ప్రవేశపెట్టా రు. క్యాబినెట్ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 'దేశంలో మొదటిసారి కులగణన చేసి చరిత్ర సృష్టించాం. పకడ్బందీగా సర్వేచేసి సమాచారం సేకరించాం. కులగణన, ఎస్సీ వర్గీకరణకు రోడ్ మ్యాప్ తెలంగాణ నుంచి ఇస్తున్నాం. కులగణన విషయం లో ప్రధాని పైనా ఒత్తిడి పెరుగుతుంది. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పుతో పాటు మంత్రివర్గ ఉప సంఘం, ఏకసభ్య కమిషన్ సిఫార్సుల ప్రకారం ముందుకెళ్తాం. ప్రతిపక్ష నేత సభకు రావాలి కదా! ప్రధాన ప్రతిపక్షానికి బాధ్యత, చిత్తశుద్ధి లేదని వ్యాఖ్యానించారు.

## అంతరిక్షంలోనే చిక్కుకున్న సునీతా విలియమ్స్

మెదటిపేజీ తరువాయి

అనుమానాలు వస్తున్నాయి. తమ మిషన్ ప్రకారం నెల రోజుల్లోపే అంతరిక్షం నుంచి తిరిగి రావాలి. కానీ, ఇంతకాలం ఇక్కడ ఉండటం కొంచెం షాకింగ్‌గా అనిపిస్తోందనీ అన్నారు. సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ గతేడాది జూన్ 6న బోయింగ్ స్టార్‌లైనర్ క్యాప్సుల్‌లో అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. వాస్తవానికి అదే నెల 14వ తేదీన వీరిద్దరూ భూమికి తిరుగు పయనం కావాల్సి ఉండగా.. వ్యోమనౌకలో హీలియం లీకేజీ కారణంగా సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. దీంతో ఇద్దరూ ఏడు నెలలుగా అంతరిక్ష కేంద్రంలోనే చిక్కుకుపోయారు. అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్‌లను సురక్షితంగా భూమ్మీదకు తీసుకురావాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమ సాయం కోరినట్లు 'స్పేస్ ఎక్స్' అధినేత ఎలాన్ మస్క్ అన్నారు. త్వరలో ఈ పనిని పూర్తిచేస్తామని 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. వారిద్దరినీ తిరిగి భూమి పైకి తీసుకువచ్చేందుకు బైడెన్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదని.. వారు చేసిన ఆలస్యం వల్ల వ్యోమగాములు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని విమర్శించారు.

## యధాతథంగా పాతపన్ను విధానం

మెదటిపేజీ తరువాయి

పాత పన్ను విధానాన్ని రద్దు చేస్తారన్న ప్రచారం నేపథ్యంలో దీనిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. పాత పన్ను విధానం రద్దు చేసే ఆలోచన లేదని స్పష్టం చేశారు. ఇండియాటుడే– బిజినెస్‌టుడే నిర్వహించిన 2025 రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న సందర్భంగా దీనిపై మాట్లాడారు. 'పన్ను చెల్లింపుదారులందరూ కొత్త పన్ను విధానంలోకి మారాలని మీరు భావిస్తున్నారా?' అంటూ ఎదురైన ప్రశ్నకు నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. పాత పన్ను విధానం రద్దు చేయాలన్న ప్రతిపాదన తమ వద్ద లేదన్నారు. పన్ను ఫైలింగ్ విధానం సరళంగా ఉండాలనే ఉద్దేశంతో కొత్త పన్ను విధానం తీసుకొచ్చినట్లు చెప్పారు. కొత్తగా తీసుకురాబోయే ఆదాయపు పన్ను చట్టం గురించి కూడా ఈ సందర్భంగా ప్రస్తావన వచ్చింది. 1961లో తీసుకొచ్చిన పాత ఆదాయపు పన్ను చట్టం స్థానంలో అనేక మార్పులు, చేర్పులతో కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. మరికొద్ది రోజుల్లో ప్రవేశపెట్టబోయే ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందుతుందని భావిస్తున్నట్లు ఆమె తెలిపారు.

## కుంభమేళా మృతుల సంఖ్యను దాస్తున్నారు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి4(ప్రజాక్షేత్రం:

అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో ఇటీవల తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన వారి సంఖ్యను ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం దాచిపెడు తోందని సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ఆరోపించారు. మంగళవారం పార్లమెంటులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశా రు. 'ప్రభుత్వం నిరంతరం బడ్జెట్ గణాంకాలు ఇస్తూనే ఉంది. అదే విధం గా.. మహాకుంభమేళా లో మరణించిన వారి గణాంకాలు సైతం ఇవ్వాలి. అక్కడి ఏర్పాట్లపై స్పష్టత ఇవ్వడానికి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి. కుంభమేళా నిర్వహణ బాధ్యతలు ఆర్మీకి అప్పగించాలని డిమాం డ్ చేస్తున్నానని అన్నారు. మృతుల సంఖ్య, క్షతగాత్రులకు అందించిన వైద్యం, మందులు, ఆహారం, రవాణా వంటి అన్ని వివరాలను పార్లమెంటులో సమర్పించాలి. ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు నిజాన్ని దాచిన వారిని శిక్షించాలని డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నారు. నేరం లేకుంటే ఆ గణాంకాలను ఎందుకు దాచారని అఖిలేశ్ యాదవ్ ప్రశ్నించారు. అఖిలేశ్ యాదవ్ చేసి న ఆరోపణలపై మంగళవారం భాజపా ఎంపీ హేమమాలిని స్పందించా రు. ఆ ఘటనను పెద్దదిగా చేసి చూపుతున్నారని అన్నారు. సమాజ్‌వాదీ పార్టీ ఆరోపణలను తోసిపుచ్చారు. 'అసత్యాలు మాట్లాడటమే అఖిలేశ్ యాదవ్ పని. మేం కూడా కుంభమేళాను సందర్శించాం. కుంభమేళాకు ఎంతోమంది వస్తున్నారు. అంతమంది వస్తున్నప్పుడు నిర్వహణ కష్టమైనప్పటికీ.. యూపీ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చాలా బాగా నిర్వహిస్తోందని అన్నారు.

## బషీరాబాద్‌లో ఎక్స్‌ప్రెస్ రైలు ఆపాలి

- కేంద్ర రైల్వే సహాయ మంత్రి వీరన్న సోమన్నకు వినతిపత్రం అందజేసిన శంకర్ స్వామి.



బషీరాబాద్ ఫిబ్రవరి 4 (ప్రజాక్షేత్రం)

బషీరాబాద్ రైల్వే స్టేషన్ లో ఎక్స్ప్రెస్ రైలు ఆపాలని,బషీరాబాద్ మండల పరిధిలోని దామర్చేడ్ గ్రామానికి చెందిన తెలంగాణ సాధు పరిషత్ సంఘం అధ్యక్షుడు శంకర్ స్వామి మంగళవారం కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి వీరన్న సోమన్నకు వినతిపత్రం అందజేశారు. ఈ క్రమంలో ఆయన మర్యాద పూర్వకంగా కలిసి, పలు అంశాల పైన చర్చించారు. ఈ సందర్భంగా శంకర్ స్వామి మాట్లాడుతూ.. బషీరాబాద్ రైల్వే స్టేషన్లో ఎక్స్ప్రెస్ రైలు ఆపాలని, మండల ప్రజలు చాలా రోజులుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సూచించారు. కాగా తమ సమస్యలను గుర్తించి, మండల ప్రజల ఆకాంక్ష మేరకు నవాండ్గి రైల్వే స్టేషన్ నందు పలు ఎక్సప్రెస్ రైళ్లు నిలపాలని మంగళవారం కేంద్ర మంత్రి నివాసం దగ్గరకు వెళ్లి వినతి పత్రం అందించారు. ఈ మేరకు శంకర స్వామి వినతుల మేరకు మంత్రి సోమన్న వీరన్న దీనిపై సానుకూలంగా స్పందించి ఒక రైలు ఖచ్చితంగా ఆగేవిధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. మిగతా రైళ్ల విషయంలో కూడా సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామన్నారు. తదనంతరం లక్ష గృహాలు లక్ష్మీ నిలయాలు కార్యక్రమంలో భాగంగా శ్రీ లక్ష్మీ అమ్మవారి విగ్రహాన్ని రైల్వే సహాయక మంత్రి అయినా వీరన్న సోమన్నకు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రభు స్వర్ణ లింగం, రవి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దేవాలయాన్ని అభివృద్ధి చేస్తాం

- భీమిలి ఎమ్మెల్యే గంటా



సింహాచలం,ఫిబ్రవరి 04(ప్రజాక్షేత్రం):

సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలోని సూర్య భగవానుడి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. కృష్ణాపురం గోశాల సమీపంలోని సూర్యనారాయణ స్వామి వారిని రథసప్తమి సందర్భంగా మంగళవారం ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2019లో తాను మంత్రిగా ఉన్నప్పుడు స్వామి వారి విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు. రథసప్తమి రోజునే కాకుండా ఆదివారాల్లో కూడా భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటోందని,రద్దీకి తగ్గట్టు సౌకర్యాలు కల్పించడానికి ప్రణాళిక సిద్ధం చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. పూర్తి స్థాయి సూర్య దేవాలయంగా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు. సూర్య భగవానుడి దర్శనానికి వచ్చిన గంటా శ్రీనివాసరావుకు ఏ.ఈ.ఓ. ఎన్.ఆనంద్ కుమార్, ప్రోటోకాల్ సూపరింటెండెంట్ విక్రమ్, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్థానిక కార్పొరేటర్ పి.వి.నరసింహం,టీడీపీ వార్డు అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్,స్థానిక నాయకులు సిరిపురపు సురేష్,గుసిడి అవినాష్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి స్టడీ మెటీరియల్ పంపిణీ




నాంపల్లి,ఫిబ్రవరి 04(ప్రజాక్షేత్రం):

విజ్ఞానం కోసం పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయం మల్లికార్జునరావు ఎంఈఓ నాంపల్లి మంగళవారం నాంపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో పదవతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి మల్లికార్జున్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కోట్ల రూపాయలు అందరి దగ్గర ఉన్న సహాయం అందించడానికి వెనుకాడుతున్న ఈ రోజులలో విద్యాభివృద్ధి కోసం తన వంతుగా ఏదో చేయాలని సంకల్పంతో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చేల్లం పాండురంగారావు చాలా సంతోషకరమని ఆయన అన్నారు. విద్యార్థులు స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకొని కష్టపడి ఇష్టంగా చదివి మంచి రిజల్ట్ సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు విద్యార్థుల భవిష్యత్తు ఎదుగుదలకు ఉపయోగపడే విధంగా ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆయన అన్నారు పి ఆర్ ఆర్ ఫౌండేషన్ భవిష్యత్తులో విద్యార్థుల విజ్ఞానం కోసం మరెన్నో కార్యక్రమాలు చేపట్టి సమాజ మార్పు కోసం ఫౌండేషన్ నిర్వహించే కార్యక్రమాలు దోహదపడతాయని ఇలాంటి సేవా భావంతో విజ్ఞానాన్ని పెంపొందించడం కోసం పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పెట్టుకున్న లక్ష్యానికి చేరాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఆలపించిన గేయాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి అనంతరం విద్యార్థులకు పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు పాఠశాల ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి చేతుల మీదగా 100 మంది విద్యార్థులకు ఇంగ్లీష్ మ్యాథమెటిక్స్ సైన్స్ స్టడీ మెటీరియల్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు,వెంకటేశ్వర్లు, శంకర్,అర్జున్, సత్యనారాయణ,కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు బడ్జెట్లో మొండి చేయి

- ఎనిమిది మంది బిజెపి ఎంపీలు తెలంగాణ తెచ్చింది సున్నా.
- బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగింది... తాండూరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ కుమార్ వెల్లడి.



తాండూర్ ఫిబ్రవరి 4(ప్రజాక్షేత్రం):

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి మిగిల్చిందని తాండూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్‌కుమార్ అన్నారు. మంగళవారం తాండూర్ చౌరస్తా దగ్గర యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో బిహార్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో, అక్కడ రాజకీయ లబ్ధికోసం బిజెపి కేంద్ర బడ్జెట్ ని ఉపయోగించుకుంటుందని ఆక్షేపించారు. కాగా దేశం మొత్తం ప్రజల నుంచి భారీగా పన్నులు వసూలు చేస్తుంది. కానీ బడ్జెట్లో మాత్రం అందరికీ సమానంగా ఇవ్వకుండా.. బిజెపి ప్రభుత్వం ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. తెలంగాణ నుండి 40,000 కోట్ల రూపాయలు జీఎస్టీ రూపంలో కేంద్రానికి వెళుతున్నాయి. కానీ బడ్జెట్లో తెలంగాణకు నిధులను ఎందుకు కేటాయించలేద ప్రశ్నించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తుందని, ఇంత వివక్ష ఎందుకు చూపిస్తుందో వెల్లడించాలని బడ్జెట్ విషయంలో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందని పునరుద్ఘాటించారు. అదే సమయంలో బీహార్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆ రాష్ట్రానికి బడ్జెట్ లో పెద్దపీట వేసిందని దయబద్దారు. ఇంత అన్యాయం జరిగినా.. తెలంగాణ బిజెపి ఎంపీలు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అనిల్ కుమార్ ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అనిల్, తాండూర్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ కుమార్, తాండూర్ యూత్ కాంగ్రెస్ మండ ల అధ్యక్షుడు సుధాకర్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, పెద్దేముల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ, బషీరాబాద్ మండల యూత్ ప్రెసిడెంట్ సతీష్, అల్తాఫ్, ఎన్ఎస్ యూఐ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, సభ్యులు.. రవి, రఫీక్, చరణ్, అనిల్, హరీష్ గౌడ్, సుదీర్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలి

- టెన్త్ ఎగ్జామ్‌లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి.
- విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలి.

ఎంఈఓ నర్సింగ్ రావు.





పెద్దేముల్ ఫిబ్రవరి 4( ప్రజాక్షేత్రం):

పదో తరగతి విద్యార్థులు రాబోయే పరీక్షలకు సన్నద్ధం కావాలని మండల విద్యాధికారి నర్సింగ్‌రావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తట్టేపల్లి హరిజనవాడ ప్రైమరీ స్కూల్, రచ్చకట్ట తండా ఎంపీపీఎస్, జయరాం తాండ, ఊమ్లా నాయక్ తాండపాషాపూర్ పాఠశాలలను ఆయన సందర్శించారు. అనంతరం విద్యార్థుల యొక్క ఎఫ్ఎల్ఎన్ సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. ఈ క్రమంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు అందరూ కష్టపడి చదివి పరీక్షలు బాగా రాసి, వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు.

## మాతా శిశు ఆసుపత్రిలో పసికందు మృతి..!

- ఆసుపత్రి ముందు కుటుంభీకుల ఆందోళన



తాండూరు, ఫిబ్రవరి 4(ప్రజాక్షేత్రం)

తాండూరు పట్టణం హైదరాబాద్ రోడ్డు మార్గంలోని మాతా శిశు ఆసుపత్రి(ఎంసీహెచ్)లో ఓ పసికందు మృతి చెందింది. ఈ సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. బాధిత కుటుంభీకులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పెద్దేముల్ మండలం తట్టెపల్లి గ్రామానికి చెందిన పిట్ల నర్సింలు భార్య రాజేశ్వరి నిండు గర్భిణీ. సోమవారం రాత్రి పురిటి నొప్పులు రావడంతో 9 గంటల సమయంలో తాండూరులోని మాతా శిశు ఆసుపత్రికి తరలించారు. సుమారు గంట తరువాత బాబు పుట్టి చనిపోయినట్లు వైద్యులు చెప్పారని భర్త నర్సింలు తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన తరువాత సరైన వైద్యం అందించలేదని, చాలా సమయం నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. మరోవైపు వైద్యులు మాట్లాడుతూ రాజేశ్వరికి వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయలేదని చెప్పుకొచ్చారు.న కార్యదర్శి ప్రవీణ్, పెద్దేముల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, బషీరాబాద్ మండల యూత్ ప్రెసిడెంట్ సతీష్, అల్తాఫ్, ఎన్ఎస్ యూఐ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, సభ్యులు.. రవి, రఫీక్, చరణ్, అనిల్, హరీష్ గౌడ్, సుదీర్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## గోపరాజుపల్లి,దుప్పల్లి మధ్య బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని నిరసన వ్యక్తం తెలిపిన మండల కార్యదర్శి సిర్పంగిస్వామి

వలిగొండ,ఫిబ్రవరి 04 (ప్రజాక్షేత్రం):




యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి,దుపెల్లి గ్రామాల మధ్యన బీటి రోడ్డు ఏర్పాటు చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ వలిగొండ మండలం చివరి గ్రామాలను ప్రభుత్వం అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, గోపరాజుపల్లి ఎక్స్ రోడ్డు నుండి దుపెల్లి వరకు బీటి రోడ్డు ను ఏర్పాటు చేయాలని అన్నారు. కిలోమీటర్ వరకు మట్టి రోడ్డుతో ఇరు గ్రామాలు ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే రోడ్డును నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోపరాజుపల్లి,చిత్తాపురం, దుప్పెల్లి,సిపిఎం నాయకులు ఏనుగుల నరసింహ,ఏటే ల్లి నరసింహ,కందుల బిక్షం,రుద్ర పాల్గొన్నారు.

## వ్యక్తి దారుణ హత్య..!

- బషీరాబాద్ మండలంలోని నవాల్గా గ్రామంలో ఘటన.



బషీరాబాద్ ఫిబ్రవరి 4 (ప్రజాక్షేత్రం):

ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన ఘటన బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నవల్గా గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వరాలు ఇలా ఉన్నాయి.. మండల పరిధిలోని నవాల్గ గ్రామానికి చెందిన మాల శామప్ప (39) ను గుర్తుతెలియని వ్యక్తులు బండరాళ్లతో కొట్టి చంపినట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన పలువురు మంగళవారం ఉదయం రోడ్డు పక్కనే పడి ఉన్న శ్యామప్పను చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. అనంతరం ఇట్టి విషయాన్ని పోలీసులకు సమాచారం అందించగా, తాండూర్ డిఎస్పీ తోపాటు, రూరల్ సీఐ.. బషీరాబాద్ ఎస్ఐ శంకర్ హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొన్నారు. విచారణలో భాగంగా క్లూజ్ టీంకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకొని వేలిముద్రలు సేకరించారు. అనంతరం డాగ్ స్క్వాడ్ తో పరిసర ప్రాంతాలన్నీ తనిఖీ చేశారు. కాగా పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నమని పోలీసులు తెలిపారు.

## సేవాలాల్ జయంతిని ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలి

- ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ వెల్లడి.



తాండూర్ ఫిబ్రవరి 4(ప్రజాక్షేత్రం):

శ్రీసంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని తాండూర్ నియోజకవర్గ ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్‌రాథోడ్ అన్నారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 15 సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ఆ రోజును ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించి, గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని పేర్కొన్నారు.

# జర్నలిస్టుల ఐక్యతతోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం

- మహాజన వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కో కన్వీనర్ డప్పు రామస్వామి
- మాదిగ జర్నలిస్ట్ ఫోరం(ఎంజేఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు లాలియ్య మాదిగ



**శంకర్ పల్లి ఫిబ్రవరి 05(ప్రజాక్షేత్రం):**

మాదిగ జర్నలిస్టుల ఐక్యతకై,వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుందని మహాజన వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కో కన్వీనర్ డప్పు రామస్వామి, మాదిగ జర్నలిస్ట్ ఫోరం(ఎంజేఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు లాలియ్య మాదిగ అన్నారు. సోమవారం ఎస్సీ వర్గీకరణకై మందకృష్ణ మాదిగ ఈనెల 7వ తేదీ హైదరాబాద్ మహానగరం జరుపతలపెట్టి లక్ష డప్పులు- వేయ్యి గొంతులు సాంస్కృతిక మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని చేవెళ్ల నియోజకవర్గం మాదిగ జర్నలిస్టుల ఆధ్వర్యంలో జిపిఆర్ గార్డెన్ లో సన్నాహక సమావేశం జరిగింది. సీనియర్ జర్నలిస్ట్ బుచ్చన్న అధ్యక్షతన జర్నలిస్టుల సన్నాహక సమావేశానికి డప్పు రామస్వామి, లాలయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మద్దిలేటి మాదిగ ఉపాధ్యక్షులు క్యాసారం శంకర్రావు మాదిగలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి ఎంతో పవిత్రమైనదని, మాదిగ జాతి భవిష్యత్తుకై మందకృష్ణ మాదిగ ఈనెల 7వ తేదీన హైదరాబాద్ మహానగరంలో చేపట్టిన లక్ష డప్పులు 1000 గొంతులు సాంస్కృతిక మహా ప్రదర్శనకు డప్పులతో తరలి రావాలని పిలుపునిచ్చారు న్నారు.జిల్లాలోని మాదిగ జర్నలిస్టుల హక్కుల సాధన కొరకు పోరాడుతామని, మాదిగ జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, మాదిగ జర్నలిస్టులకు ప్రభుత్వం అన్ని విధాల సహయ సహకారాలు అందించి, వారి అభివృద్ధికి కృషి చేయాలని, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు మాదిగ జర్నలిస్టులకు అందే విధంగా కృషి చేయాలని అన్నారు.30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ పోరాటంలో ఏ బి సి డి ల వర్గీకరణ కొరకు ఎంతోమంది అమర వీరులు తమ కుటుంబాలను తమ జీవితాలను లెక్కచేయకుండా, ఏబిసిడి వర్గీకరణ అయితే నా జాతి బాగుపడుతుందని వారి జీవితాలను త్యాగం చేసి అమరులయ్యారని తెలిపారు. ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో 1994 .లో 20 మంది యువకులతో మొదలైన ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాటం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఒక మాదిగలకే కాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలకు అన్యాయం జరిగితే పోరాడిన సంగతి మనందరికీ తెలుసునని అన్నారు. పాలకులకు ఎన్నికలు వచ్చినప్పుడు ఎమ్మార్పీఎస్ ను ఒక యంత్రాంగంగా వాడుకొని ఓట్లు వేయించుకొని మాదిగలను బానిసలుగా చూస్తున్నారే తప్ప రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు సుముకుత చూపడం లేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఎస్సీల ఏబిసిడిలు వర్గీకరణను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. జూలై 7న ఎమ్మార్పీఎస్ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 సంవత్సరాలు నిండిన సందర్భంలో ఏ బి సి డి ల వర్గీకరణ కోసం అమరులైన అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారి త్యాగాల ఫలితంగా ఎస్సీ వర్గీకరణ అమలు విజయానికి ఎంతో దూరం లేదని అన్నారు. మన డప్పు, మన పాట ద్వారా ఎన్నో ఉద్యమాలకు ప్రాణం పోసి, నడక నేర్పి ఎన్నో విజయాలు సాధించామన్నారు. 50 ఏళ్లుగా ఏకపక్షంగా రిజర్వేషన్ ఫలాలను అనుభవిస్తున్న మాలలు ఎస్సీ వర్గీకర ణను వ్యతిరేకిస్తున్నారని, వారికి మనమంతా సంఘటితమై పోరాటం చేసి మన హక్కులను సాధించుకోవాలని, మన పోరాటానికి కలం తోడై కదలి రావాలని జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగళ్ల ప్రవీణ్ కుమార్ మాదిగ, సీనియర్ జర్నలిస్టులు చంద్రశేఖర్, రాజు,శ్రీధర్, మహేష్,రమేష్, నరసింహ, నవీన్,సంజీవ, శేఖర్, శ్రీను, అనిల్, విజయ్, రాములు, రామస్వామి, సందీప్, లోకరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులు అప్రజాస్వామికం

- బిఆర్ఎస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్



**వనపర్తి,ఫిబ్రవరి 04 (ప్రజాక్షేత్రం):**

బూటకపు బీసీ కుల గణనకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విఫలం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బిఆర్ఎస్ అధికార ప్రతినిధి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ అన్నారు. మంగళవారం పట్టణ ఎస్సై హరిప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు వాకిటి శ్రీధర్ తో పాటు బీచుపల్లి యాదవ్ మరికొందరు బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వే నివేదిక తప్పుల తడకగా ఉందని 50 శాతానికి పైగా ఉన్న బీసీలను 46.2%గా చూపిస్తూ బలహీనవర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా సర్వేలో పాల్గొనని వారి వివరాలు మరోసారి తెప్పించి పూర్తిస్థాయిలో సర్వే నివేదిక తయారుచేసి అసెంబ్లీలో ఆమోదం చెప్పి చట్టబద్ధత కల్పించాలని కోరారు.తూతూ మంత్రంగా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపామని చేతులు దులుపుకోవడం సరికాదన్నారు.

## వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు ప్రత్తిపాడులో ఎమ్మెల్సీ ఎన్నికల అవగాహన సదస్సు



**ప్రతిపాడు,ఫిబ్రవరి 04 (ప్రజాక్షేత్రం):**

కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గము, ప్రత్తిపాడు టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సదస్సుకు నియోజవర్గ పరిశీలకులు గొంప కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కూటమి పార్టీల నుండి పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరం ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా నియోజకవర్గ పరిశీలకులు కృష్ణ కోరారు.. కూటమి ప్రభుత్వము అధికారం చేపట్టాక రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు... చంద్రబాబు నాయుడు ఆహ్వానం మేరకు ఎందరో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వైపు చూస్తున్నారని,రాష్ట్రం లో పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తున్నారని అన్నారు.మేధావి వర్గమైన గ్రాడ్యుయేట్ లు అందరూ రాజశేఖరం కి మద్దతు తెలపాలని అన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఎన్డీఏ శ్రేణులుపాల్గొన్నారు.

## వెయ్యి గొంతులు లక్ష డప్పులు సాంస్కృతిక ఆయుధ ప్రదర్శనకు భారీగా తరలి రావాలి

- మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి
- మండల అధ్యక్షులు కొండిగారి మహేందర్
- చిన్నమంగళారం గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా గన్నెపాగ కృష్ణ మాదిగ





**మొయినాబాద్,ఫిబ్రవరి 04 (ప్రజాక్షేత్రం):**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు,పద్మశ్రీ అవార్డు గ్రహిత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన హైదరాబాద్ లో నిర్వహించే వేయిగొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మొయినాబాద్ మండలం చిన్నమంగ ళారం గ్రామంలో సోమవారం రాత్రి ఎమ్మార్పీఎస్ అద్యక్షులు కొండి గారి మహేందర్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతన కమిటీని ఎన్నిక చేసారు.తదనంతరం డప్పు చప్పుళ్ళ ఆటపాటలతో గ్రమంలో అందర్నీ అలరింప చేశారు.డప్పులతో తరలి రండి.ఎస్సీ వర్గీకరణ అమలుకు అండదండలు అందించండి అంటూ ఎమ్మార్పీఎస్ మండల అద్యక్షులు కోరారు.నూతనంగా చిన్నమంగళారం గ్రామ అధ్యక్షులుగా గన్నేపాగ కృష్ణ మాదిగ, ఉపాధ్యక్షులుగా భిక్షపతి మాదిగ,మొండి విజయ్ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా మునుగాల రాజ మాదిగ,కార్యదర్శిగా కొమ్ము కృష్ణ మాదిగ,ట్రెజరర్ నడిమింటి రవి మాదిగ, అధికార ప్రతినిధి గన్నేపాగ పాండు మాదిగ,నడిమింటి పద్మరావు మాదిగ,కల్చరల్ యాక్టివిటీస్ చేగూరి వంశీ మాదిగ, చేగూరి రాహూల్, అడ్వైజర్ గన్నెపాగ శంకరయ్య (మాజీ చైర్మన్),గన్నేపాగ పద్మరావ్,బొర్ర శంకర్, గన్నెపాగ నర్సింగ్ రావు,నడిమింటి రాములు, ముటుపూరి వెంకటేష్, గన్నేపాగ ప్రవీణ్, మొండి ఆనందం, చేగురి రాజు, గన్నేపాగ ధన్ రాజ్,నడిమింటి రత్నం, గన్నేపాగ ప్రసాద్, బొర్ర నాగ రాజు, బొర్ర రాజు, చేగూరి సంపత్ కుమార్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మాదిగ నాయకులు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభను గుర్తించాలి

- శంకర్‌పల్లి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్



**శంకర్ పల్లి ఫిబ్రవరి 04(ప్రజాక్షేత్రం):**

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల ప్రతిభను ప్రతి ఒక్కరూ గుర్తించాలని శంకర్‌పల్లి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం పట్టణ పరిధి 15వ వార్డు అయ్యప్ప రెడ్డిగూడ, ప్రాథమిక బాలుర, బాలికల పాఠశాలలో చదివే విద్యార్థిని,
విద్యార్థులకు సాత అరుణాదేవి ట్రస్ట్ ద్వారా విద్యా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ చైర్ పర్సన్ మాట్లాడుతూ సాత అరుణాదేవి ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు మరెన్నో సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్ రెడ్డి, పాండురంగారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరండి

- కంచిరావుపల్లిలో అడ్మిషన్ డ్రైవ్ చేపట్టిన కళాశాల అధ్యాపకులు.



**వనపర్తి,ఫిబ్రవరి 04 (ప్రజాక్షేత్రం):**

పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరితే మీకు ఉజ్వల భవిష్యత్తును కల్పిస్తామంటూ కళాశాల అధ్యాపక బృందం అడ్మిషన్ డ్రైవ్ చేపట్టింది. మంగళవారం కంచిరావుపల్లి జెడ్పి హైస్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు.తమ కళాశాలలో ఎంపీసీ,బైపీసీ,సీఈసీ, హెచ్ఇసి కోర్సులకు తెలుగు, ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేస్తున్నామని తెలిపారు.ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో సుశిక్షితులైన అధ్యాపక బృందం ఉందని ప్రతి ఒక్కరూ ప్రైవేటు కళాశాలలో చేరి తల్లిదండ్రులకు ఆర్థిక భారం మోపకుండా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి మాట్లాడుతూ తమ పాఠశాల నుండి ప్రతి సంవత్సరం 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరి తమ భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్నారని తెలిపారు. తాము కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరేందుకు తమతో చదువుతున్న విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం హనుమంతు రెడ్డి,సి. కృష్ణయ్య,నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

- ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ.



**వనపర్తి,ఫిబ్రవరి 04 (ప్రజాక్షేత్రం):**

వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టారని బిజెపి జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ అన్నారు. మంగళవారం పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 50 లక్షల కోట్ల బడ్జెట్ లో కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రైతులకు ఐదు లక్ష పెంచి అధిక వడ్డీ రుణాల బారిన పడకుండా కాపాడడం జరిగిందని అన్నారు.పప్పు ధాన్యాల ప్రోత్సాహానికి, పత్తి రైతుల కోసం మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ ఏర్పాటు చేసి వేతన జీవులకు 12 లక్షల వరకు పన్ను రాయితీతో పాటు స్టాండర్డ్ డిడక్షన్ 75000 కలిపి 12 లక్షల 75000 అందజేస్తుందని తెలిపారు. పట్టణ అభివృద్ధికి లక్ష కోట్లతో అర్బన్ చాలెంజ్ ఫండ్ ఏర్పాటుతో ఒక నగరపాలిక, మునిసిపాలిటీల అభివృద్ధికి నిధులు అందరూ ఉన్నాయని తెలిపారు.ఉమ్మడి జిల్లాలో ఐదు డేకేర్ క్యాన్సర్ కేంద్రాల వైద్యం ఉచితంగా అందుబాటులోకి రానున్నదని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు శ్రీశైలం,చిత్తారి ప్రభాకర్,రామన్ గౌడ్, సీతారాములు,రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి,పెద్దిరాజు తిరుమలేష్,మధు రెడ్డి గోపీనాథ్ యాదవ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి




**వలిగొండ,ఫిబ్రవరి 04 (ప్రజాక్షేత్రం):**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర అన్నారు. మంగళవారం వలిగొండ కేంద్రంలో నిర్వహించిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వములు ఎన్నికల హామీలను విస్మరించాయని,ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉపాధి కల్పన విద్యా వైద్యా రంగాల ప్రతిపాదనలేదని అన్నారు.ఇచ్చిన హామీలను అమలు పరచాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు,సలిగంజి వీరస్వామి,ఎల్లంకి మహేష్, మహేందర్,మొగిలి శేఖర్,బత్తిని నరేష్ పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి జాతరలో పాల్గొన్న చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్



**శంకర్ పల్లి ఫిబ్రవరి 04(ప్రజాక్షేత్రం):**

శంకర్‌పల్లి మండల పరిది ,లోని జన్వాడ గ్రామంలో వెలసి న పెద్దమ్మ తల్లి మూడవ వార్షికోత్సవ ఉత్సవానికి మంగళవారం చేవెళ్ల నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బీమ్ భరత్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, దర్శించుకున్నారు. అమ్మవారి దయతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మైసయ్య, ముదిరాజ్ సంఘం వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్, రాములు, శ్రీశైలం, రాజు, మహేందర్ పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్



**శంకర్ పల్లి ఫిబ్రవరి 04(ప్రజాక్షేత్రం):**

శంకర్‌పల్లి నూతన మున్సిపల్ కమిష నర్ యోగేష్ నాయక్‌ను మంగళవారం ఆయన కార్యాలయంలో మాజీ మున్సి పల్ చైర్ పర్సన్ విజయ లక్ష్మి ప్రవీణ్ కుమార్ మర్యాదపూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు మాజీ చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్ట ణాన్ని అభి వృద్ధి పథంలో ముందుకు నడపాల ని కమిషనర్‌ను కోరారు. కార్యక్రమం లో నాయకులు పాండురంగారెడ్డి ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు అభినందనీయం

- మాజీ మంత్రి చంద్రశేఖర్



**వికారాబాద్ ఫిబ్రవరి 04(ప్రజాక్షేత్రం):**

ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టడం ఎంతో శుభ పరిణామమ ని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఏ. చంద్రశేఖర్ అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెడుతున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. నాటి పిసిసి అధ్యక్షుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేవెళ్ల సభలో ఎస్సీ డిక్లరేషన్ హామీ ఇచ్చి నేడు ముఖ్యమంత్రిగా అసేంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి, అమలు పర్చేందుకు తీసుకుంటున్న చర్యలు శుభ పరిణామం అని అన్నారు. 30,40 ఏళ్ళ కల సాకారం కాబోతుంది అని సంతోషం వ్యక్తం చేశారు . గతంలో ఎవరు చేయలేక పోయారని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన వెంటనే దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసేంబ్లీ లో ప్రకటన చేశారు అని, మాదిగల గురించి ఆలోచించే వ్యక్తి, మాదిగల సమస్యలపై అవగాహన ఉన్నా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. మాదిగలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అయన తెలిపారు.

## మా ఇంట్లో రేవంత్‌రెడ్డి ఫొటో లేదు

- ఇంకా కేసీఆర్ ఫొటోనే ఉంది
- హైడ్రా తీరుపై మరోసారి మండిపడ్డ దానం నాగేందర్



**హైదరాబాద్,ఫిబ్రవరి4(ప్రజాక్షేత్రం:**

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రాపై పలు సందర్భాల్లో నోరువిప్పారు. హైడ్రా వల్ల పేదల జీవితాలు ఆగం అవుతున్నాయని, పిల్లల పుస్తకాలు, సామగ్రి బయటపడేయడంతో బాధకలుగుతుందని అప్పట్లో ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తాజాగా మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. "నేను పోలీసులతో, హైడ్రా విషయం లో కాంప్రమైజ్ అయ్యే ప్రసక్తే లేదు. మా ఏరియాకు వస్తే ఊరుకునేది లేదని రంగనాథ్‌కు చెప్పిన. పేదల ఇండ్లను కూలుస్తాం అంటే ఊరుకోను. అవసరమైతే జైలుకు పోతా కానీ కాంప్రమైజ్ కాను. నా ఇంట్లో వైఎస్, కేసీఆర్ ఫొటోలు ఉన్నాయి. రేవంత్ రెడ్డి ఫోటో ఇంకా రాలేదు" అంటూ దానం నాగేందర్ వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడీ వ్యాఖ్యలు సొంత పార్టీలో పెను సంచలనంగా మారాయి. అధికార పార్టీలో ఉండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా దానం వ్యవహరిస్తున్న తీరుపై పార్టీ నేతలు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే చింతల్ బస్తీ కూల్చివేతలకు సంబంధించి దానం వ్యవహారతీరును పరిశీలిస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ తెలిపారు. తాజాగా మరోసారి అధికారులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలతో పాటు రేవంత్ రెడ్డి ఫోటో విషయంలో ఆయన తీరుపై కాంగ్రెస్ పెద్దల నుంచి రియాక్షన్ ఎలా ఉంటుందో చూడాలి. కాగా.. ఆపరేషన్ రోప్‌లో భాగంగా ఇటీవలకాలంలో చింతల్‌బస్తీలో అక్రమ నిర్మాణాలను జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు గుర్తించి కూల్చివేతలు చేపట్టారు. స్థానికుల సమాచారం మేరకు అక్కడకు చేరుకున్న ఎమ్మెల్యే.. అధికారులపై విరుచుకుపడ్డారు. నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడి నుంచి ఇక్కడికి బతకాడానికి వచ్చి.. ఇక్కడే ఉన్న మమ్మల్ని బతకనివ్వరా అంటూ ప్రశ్నించారు. వెంటనే కూల్చివేతలను నిలిపివేయాలంటూ ఎమ్మెల్యే దానం నాగేందర్ హెచ్చరించడంతో అధికారులు అక్కడి నుంచి వెనుదిరిగారు. కానీ దానం చేసిన మాస్ వార్నింగ్ సంచలనం రేపింది.

# అక్రమ వలసదారులపై ఉక్కుపాదం

- వెతికి పట్టుకుని మరీ దేశందాటిస్తున్న ట్రంప్
- మిలిటరీ విమానంలో పలువురు భారతీయుల తరలింపు

**వాషింగ్టన్,ఫిబ్రవరి4(ప్రజాక్షేత్రం:**



అమెరికాలో అధికారం చేపట్టిన తర్వాత, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను దేశం నుండి బహిష్కరించడానికి కఠినమైన చర్యలు తీసుకుంటున్నారు. నిన్న మొన్నటి వరకు కెనడా, మెక్సికో, కొలంబియా, బ్రెజిల్ దేశాలకు చెందిన వారిని గెంటేసిన ట్రంప్.. తాజాగా భారత్ వంతు వచ్చేసింది. అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయ వలసదారులను స్వదేశానికి తిప్పి పంపిస్తున్నారు. అమెరికా మిలటరీకి చెందిన సి -17 ప్రత్యేక విమానం బయలుదేరింది. అమెరికన్ అధికారి ఒకరు ఈ సమాచారం ఇచ్చారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఇమ్మిగ్రేషన్ ఎజెండాను నెరవేర్చడానికి సైన్యం సహాయం తీసుకుంటున్నారు. దీని కింద సైనిక విమానాల సహాయంతో ప్రజలను బహిష్కరించే పని ప్రారంభించారు. అమెరికాలో భారత్‌కు చెందిన దాదాపు 7లక్షల 25వేలకుపైగా మంది సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఉంటున్నట్టు సమాచారం. వీరిలో 18 వేల మందిని భారత్‌కు తరలించేందుకు జాబితా రూపొందించింది. ఈ విషయంలో భారత్ కూడా తమ స్పందనను తెలియజేసింది. అక్రమ వలసలకు తాము కూడా వ్యతిరేకమని స్పష్టం చేసింది. వీసా గడువు ముగిసినా సరైన పత్రాలు లేకుండా అమెరికా సహా ఎక్కడ ఉన్నా భారతీయులను వెనక్కి తీసుకొస్తామని తెలి పింది. కాగా, మెక్సికో, సాల్వెడార్ తర్వాత అమెరికాలో ఎక్కువగా ఉంటున్నది భారతీయులే అని లెక్కలు చెబు తున్నాయి. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. దేశంలో అక్రమంగా ఉంటు న్న వారిని గుర్తిస్తున్న అధికారులు వారిని ఆయా దేశాలకు తరలిస్తున్నారు. అందులో భాగంగా భారత్‌కు ఓ విమానం బయలుదేరింది. సీ17 విమానంలో వీరిని తరలిస్తున్నారు. ట్రంప్ అధ్యక్షుడయ్యాక ఇప్పటివరకు 8వేల మంది వరకు అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు సమాచారం. అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తరలించేందుకు రంగం సిద్ధం చేశారు. అక్రమ వలసదారులను వెనక్కి పంపేందుకు ఒక్కో వ్యక్తిపై అమెరికా దాదాపు 4వేల 675 డాలర్లు ఖర్చు చేస్తోంది. ట్రంప్ ఆదేశాల మేరకు, అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దేశం నుండి బహిష్కరించాల్సిన 1.5 మిలియన్ల మంది వ్యక్తుల జాబితాను సిద్ధం చేసింది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా, భారతీయ అక్రమ వలసదారులను భారతదేశానికి తిప్పి పంపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌లతో జరి గిన చర్చల సందర్భంగా ట్రంప్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో అమెరికాలో నివసిస్తున్న అక్రమ భార తీయుల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ఏ దేశంలోనైనా చట్టవిరుద్ధంగా నివసించడాన్ని భారత్ వ్యతిరేకి స్తుందని అన్నారు. మన పౌరుల్లో ఎవరైనా అమెరికాలో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లయితే, వారు భారతీయ పౌరులు అయితే, స్వదేశానికి చట్టబద్ధంగా తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు.

# ఏపిలో కులగణన సర్వే చేపట్టండి

- సర్వేతో తెలంగాణ ఆదర్శంగా నిలిచింది
- కూటమి సర్కార్‌కు షర్మిల డిమాండ్

**విజయవాడ,ఫిబ్రవరి4(ప్రజాక్షేత్రం:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కులగణన సర్వే చేపట్టాలని కూటమి ప్రభుత్వాన్ని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. తెలంగాణ తరహాలో నిర్ణయం తీసుకోవాలన్నారు. ఐదున్నర కోట్ల రాష్ట్ర జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలంటూ ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆమె సూచించారు. మంగళవారం విజయవాడలో షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఐదున్నర కోట్ల జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలన్నారు. అలాగే కుల వివక్షకు గురవుతున్న బలహీన వర్గాల ప్రజలు ఎంత మంది ఉన్నారో లెక్కలు తీయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మనమెంతో మనకంతా అన్నట్లుగా.. రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగాలలో వారి వాటా వారికి దక్కాల్సి ఉందని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అభిప్రాయపడ్డారు. జనాభా ప్రాతిపదికన న్యాయంగా రిజర్వేషన్లు అమలు కావాల్సి ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు కులగణన చేపట్టినా.. బీజేపీ దత్తపుత్రుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్.. ఆ సర్వే వివరాలు తొక్కిపెట్టారని వైఎస్ షర్మిల వ్యంగ్యంగా అన్నారు. ఆ వివరాలు బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారంటూ మాజీ సీఎం వైఎస్ జగన్‌పై మండిపడ్డారు. బీజేపీ డైరెక్షన్‌లోనే సర్వే రిపోర్టు బయటకు పొక్కకుండా కుట్ర చేశారంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. ఇక ఓ వైపు దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తుంటే.. రిజర్వేషన్ల రద్దుకు కుట్ర అంటూ బీజేపీ తప్పు దారి పట్టించే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఉచ్చులో మీరు పడవద్దంటూ సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా వైఎస్ షర్మిల సూచించారు. వెంటనే ఏపీలో సైతం కులగణన సర్వే చేపట్టాలని.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి సూచించారు. మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శమని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల అభివర్ణించారు. ఇదో చారిత్రాత్మక ఘట్టమన్నారు. ఈ సర్వే యావత్ భారతావనికి దిక్సూచి అని తెలిపారు. దేశ భవిష్యత్ కోసం రాహుల్ గాంధీ దూరదృష్టికి ఇదొక నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీలు, 17 శాతం ఎస్సీలు, 10 శాతం ఎస్టీలు ఉన్నారని.. అంటే దాదాపు 90 శాతం వెనుకబడిన, బలహీన వర్గాల ప్రజలే ఉండటం విస్మయపరిచిన అంశమని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైతం ఇదే పరిస్థితి ఉంటుందని తాము నమ్ముతున్నామని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఈ ఏడాది జనవరిలో తెలంగాణ వ్యాప్తంగా కుల గణన సర్వే చేపట్టారు. ఆ సర్వే వివరాలను ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో సైతం కుల గణన సర్వే నిర్వహించాలని చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వాన్ని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

## కీలక పత్రాలతో ఐటీ కార్యాలయానికి వెళ్లిన దిల్‌రాజ్

**హైదరాబాద్,ఫిబ్రవరి4(ప్రజాక్షేత్రం:**



టాలీవుడ్ ప్రముఖ నిర్మాత, ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) చైర్మన్ దిల్ రాజు మంగళవారం ఉదయం ఐటీ కార్యాలయానికి వెళ్లారు. ఇటీవల దిల్ రాజు నివాసంలో ఐటీ తనిఖీలు జరిగిన విషయం తెలిసిందే. దాదాపు నాలుగు రోజుల పాటు ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. విచారణకు రావాలని ఐటీ అధికారులు నోటీసులు ఇవ్వడంతో వ్యక్తిగత విచారణకు హాజరయ్యారు దిల్ రాజు. డాక్యుమెంట్స్, బ్యాంకు వివరాలతో ఐటీ కార్యాలయానికి నిర్మాత విచారణకు వచ్చారు. వారం క్రితం దిల్ రాజు ఇంటితో పాటు అతని కార్యాలయం, వారి కుటుంబసభ్యుల నివాసాల్లో ఏకకాలంలో ఐటీ శాఖ సోదాలు చేశారు. పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు వివరాలు, ఐదు సంవత్సరాల పాటు చెల్లించిన ఆదాయపు పన్ను వివరాలతో విచారణకు హాజరుకావాలంటూ ఆదేశాలు ఇచ్చింది ఐటీ. ఈ నేపథ్యంలో కొన్ని పత్రాలతో పాటు ఆదాయపు చెల్లింపులపై పూర్తి స్థాయి పత్రాలతో దిల్‌రాజు విచారణకు హాజరయ్యారు. 2023 నుంచి 2025 వరకు సినీ నిర్మాణానికి సంబంధించిన పెట్టుబడులు, వచ్చిన ఆదాయాలకు సంబంధించి పూర్తి వివరాలు తీసుకురావాలంటూ ఐటీ ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఐటీకార్యాలయానికి వచ్చిన దిల్‌రాజు విచారణను ఎదుర్కుంటున్నారు. మరో రెండు గంటల్లో విచారణ ముగియనుంది. ఐటీ విచారణ ముగిసిన తర్వాత దిల్ రాజు మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చిన ఆదాయానికి, చెల్లించిన పన్నులకు భారీ వ్యత్యాసాలు ఉన్నాయనే ఆరోపణలు, అనుమానాలతో ఐటీ శాఖ అధికారులు దాడులు చేసిన విషయం తెలిసిందే. నాలుగు రోజుల పాటు సోదాలు జరిగాయి. సంక్రాంతికి వచ్చిన సినిమాల కలెక్షన్లపైనా దృష్టి పెట్టారు ఐటీ అధికారులు. గత రెండేళ్లుగా దిల్‌రాజు బ్యానర్‌లో నిర్మించిన సినిమాలకు సంబంధించి కొంత సమాచారాన్ని ఐటీ అధికారులు రాబట్టారు. పెట్టిన పెట్టుబడికి, వచ్చిన ఆదాయానికి భారీ వ్యత్యాసాలు ఉండటం.. వచ్చిన ఆదాయానికి, చెల్లించిన పన్నులకు కూడా పెద్ద మొత్తంలో వ్యత్యాసం ఉన్నట్లు ఐటీ అధికారులు గుర్తించారు. దిల్ రాజుతో పాటు టాలీవుడ్‌కు చెందిన పలువురు సినీ నిర్మాతల ఇళ్లు, కార్యాలయాల్లోనూ ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు.

## చైనా సుంకాలపై దీటుగా స్పందించిన చైనా

- డబ్ల్యూటిఒ నిబంధనలు ఉల్లంఘించడమేనని వ్యాఖ్య

**బీజింగ్,ఫిబ్రవరి4(ప్రజాక్షేత్రం:**

అమెరికా విధించిన టారిఫ్‌లపై చైనా ప్రభుత్వం ధీటుగా స్పందించింది. అమెరికా నుండి దిగుమతయ్యే బొగ్గు, ఎల్ఎన్‌జి ఉత్పత్తులపై 15శాతం, ముడి చమురు, ఇతర ఉత్పత్తులపై పది శాతం సుంకాలను విధిస్తున్నట్లు చైనా ప్రభుత్వం తెలిపింది. కెనడా, మెక్సికో, చైనా దేశాల వస్తువులపై దిగుమతి సుంకాలను విధిస్తూ వాణిజ్య యుద్దానికి ట్రంప్ తెరలేపిన సంగతి తెలిసిందే .అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏకపక్షంగా అధిక టారిఫ్‌లను విధించడం ప్రపంచ వాణిజ్య సంస్థ డబ్ల్యుటిఒ నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘించడమేనని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ చర్య అమెరికా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకపోగా చైనా, అమెరికాల మధ్య నెలకొన్న ఆర్థిక, వాణిజ్య సంబంధాలను దెబ్బతీస్తుందని తెలిపింది. చైనా దిగుమతులపై ట్రంప్ విధించిన 10శాతం సుంకాలు మంగళవారం నుండి అమల్లోకి రానున్నాయి. యాంటీ ట్రస్ట్ చట్టాలను ఉల్లంఘిస్తోందనే అనుమానంతో అమెరికా టెక్ సంస్థ గూగుల్‌పైనా దర్యాప్తు చేపట్టినట్లు చైనా స్టేట్ అడ్మినిస్ట్రేషన్ ఫర్ మార్కెట్ రెగ్యులేషన్ మంగళవారం పేర్కొంది. ట్రంప్ ఆదేశాలు అమల్లోకి వచ్చిన కొద్ది నిమిషాల తర్వాత చైనా ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది.

## చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వంతో రిటైర్మెంట్ ఉద్యోగులకు ఇబ్బందులు

- కనీసం హాస్పిటల్‌కు వెళ్దామన్న డబ్బుల్లేని పరిస్థితి : హరీశ్‌రావు



**హైదరాబాద్,ఫిబ్రవరి4(ప్రజాక్షేత్రం:**

చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ప్రతి ఒక్కరు ఇబ్బందులు పడుతున్నారని, దీనిలో భాగంగానే రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులూ తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. ఈ పోలీస్ అధికారి ఆవేదన చూస్తే హృదయం కలచివేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 30 ఏళ్లకు పైగా ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందించిన ఠాగూర్ నారాయణ సింగ్ ఇలాంటి పరిస్థితుల్లో ఉండటం చాలా బాధాకరమని హరీష్‌రావు వాపోయారు. ఒకవైపు ఆ అధికారి రెండు కిడ్నీలు చెడిపోయి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు, మరోవైపు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక ఆర్థిక సమస్యలు చుట్టుముట్టి ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరోగ్య భద్రత కార్డుతో చికిత్స చేయించుకుందామని ఆస్పత్రికి వెళ్తే ఆ కార్డు చెల్లదని పంపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం ఈ విశ్రాంత పోలీసు ఉద్యోగికి శాపంగా మారిందని హరీష్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఒక నారాయణ సింగ్ సమస్య కాదని.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రిటైర్డ్ అయిన 8000 మంది ప్రభుత్వ ఉద్యోగుల జీవన్మరణ సమస్య అని చెప్పారు. రేవంత్ రెడ్డికి ఉద్యోగుల పట్ల ఏమాత్రం ప్రేమ ఉన్న వెంటనే ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. వైద్యసేవలు పొందడంలో అంతరాయం కలగకుండా ఈహెచ్ఎస్, పోలీస్ ఆరోగ్య భద్రత కార్డులు ఆస్పత్రుల్లో పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు.




బుధవారం 05 ఫిబ్రవరి 2025

ప్రజాక్షేత్రం

# 70 రోజులు పూర్తిచేసుకున్న పుష్ప-2



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన ఆల్ టైం బ్లాక్ బస్టర్ చిత్రం పుష్ప 2 ది రూల్ నేటికి 70 రోజులు పూర్తి చేసుకుంది. పుష్ప పార్ట్ -1సినిమాకి సీక్వెల్‌గా వచ్చిన ఈ సినిమాకు సుకుమార్ దర్శకత్వం వహించాడు. డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం విడుదల రోజు నుంచే అటు రికార్డులతో పాటు పలు వివాదాల్లో ఇరు క్కుంది. ఈ మూవీ బెనిఫిట్ షో రోజు సంధ్య థియేటర్ వద్ద మహిళ మృతి చెందడంతో ఈ ఘటనకు సంబంధించి అల్లు అర్జున్ అరెస్ట్ కూడా అయ్యాడు.

అయితే ఇన్ని వివాదాల మధ్య ఈ చిత్రం తాజాగా 50 రోజులు కంప్లీట్ చేసుకుంది. ఈ క్రమం లోనే పలు రికార్డులను సైతం నమోదు చేసింది. ఇక పుష్ప నమోదు చేసిన రికార్డులు చూసుకుంటే.. కేవలం 32 రోజుల్లోనే ప్రపంచ వ్యాప్తంగా రూ. 1831 కోట్లు వసూలు చేసింది. ఇందులో రూ. 900 కోట్లు కేవ లం హిందీబెల్ట్ నుంచి రావడమే విశేషం. ఇవేకా కుండా.. ఫస్ట్ రోజే.. రూ.294 కోట్లువ సూళ్ల ను రాబట్టింది. ఇక ఈ చిత్రం 70 రోజులు పూర్తి చేసు కున్న సంద ర్భంగా చిత్ర బృందం ప్రత్యేక వీడి యోను పంచుకుంది.

# కాంచన 4లో ఆ ఇద్దరు హీరోయిన్లకు ఛాన్స్

హార్రర్ కా మె డీ జోనర్ సిని మాలకు దక్షిణా దితోపాటు ఉత్తరాది ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఇదే జోనర్‌లో సూపర్ క్రేజ్ సంపాదించుకున్న ఫ్రాంఛైజీ కాంచన. టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రాఘవా లారెన్స్ కాంపౌండ్ నుంచి ఈ ఫ్రాంఛైజీలో ఇప్పటికే మూడు పార్టులు రాగా.. ఇప్పుడిక కాంచన 4 టైం కూడా వచ్చేసింది. ఈ చిత్రంలో పూజాహెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయని తెలిసిందే. అంతేకాదు బీటౌన్ డ్యాన్సింగ్ క్వీన్ నోరా ఫతేహి కూడా ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తుందని మరో అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ విషయాన్ని నిర్మాత మనీశ్ షా ప్రకటించాడు. ఈ చిత్రాన్ని గోల్డ్ మైన్ ఫిలిమ్స్ తెరకెక్కించనుంది. ఈ సినిమాకు సంబంధించిన నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణులను ఫైనల్ చేయాల్సి ఉందని ఇప్పటికే ఓ చిట్‌చాట్‌లో చెప్పాడు మనీశ్ షా. కాంచన 4 జనవరి లేదా ఫిబ్రవరి 2025లో సెట్స్‌పైకి వెళ్లనుందని.. హిందీ, తమిళం, తెలుగు, మలయాళ భాషల్లో తెరకెక్కించబోతున్నామని చెప్పారు. ఈ మూవీ రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో రాబోతుందని ఇన్‌సైడ్ టాక్. కాంచన 4 గురువారం ప్రారంభమైంది. థియేటర్లలో విడుదలైన ఎనిమిది వారాల తర్వాత డిజిటల్ విడుదల అవుతుందని మనీష్ షా స్పష్టం చేశారు. హిందీ వెర్షన్ కూడా జాతీయ స్థాయిలో విడుదలవుతుందన్నారు మనీశ్ షా. కాంచన సిరీస్‌కు హిందీలో కూడా మంచి క్రేజ్ ఉంది.



# తషూటింగ్ కంప్లీట్ చేసుకున్న ది ఫ్యామిలీ మ్యాన్-3



ఓటీటీ ప్రియులకు పరిచయం అక్కర్లేని వెబ్ సిరీస్‌లలో 'ది ఫ్యామిలీ మ్యాన్' ఒకటి. మనోజ్ బాజ్‌పాయ్, ప్రియమణి లీడ్ రోల్‌లో నటించిన ఈ సిరీస్ రెండు భాగాలుగా వచ్చి అమెజాన్ ప్రైమ్‌లో రికార్డులు నమోదు చేసింది. స్పై, థ్రిల్లర్‌గా వచ్చిన ఈ సిరీస్‌ను దర్శకద్వయం రాజ్ డీకే తెరకెక్కించారు. ఈ వెబ్ సిరీస్ షూటింగ్ గత ఏడాది మేలో ప్రారంభమైన విషయం తెలిసిందే. తాజాగా ఈ సిరీస్ షూటింగ్ కంప్లీట్ చేసుకున్నట్లు రాజ్ డీకే ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ మ్యాన్ టీమ్‌తో దిగిన ఫొటోలను పంచుకున్నారు. ఈ ఫొటోలలో సమంత కూడా ఉండడం విశేషం. ఫస్ట్ సీజన్ టెర్రరిజం బ్యాక్‌డ్రాప్‌లో రాగా.. సెకండ్ సీజన్ శ్రీలంక రెబల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చి హిట్ అందుకుంది. ఇక సెకండ్ సీజన్‌లో సమంత లీడ్ రోల్ లో నటించడం విశేషం. అయితే 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' ఎక్కడైతే పూర్తైందో అక్కడి నుంచే 'ది ఫ్యామిలీ మ్యాన్ 3' మొదలవుతుందని మేకర్స్ తెలిపారు. సీజన్ 3 ఎక్కువగా నార్త్ ఈస్ట్ ఇండియాలో బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్నట్లు ప్రకటించింది. శ్రీకాంత్ తివారీ (మనోజ్ బాజ్‌పాయ్) పిల్లలు పెద్దవాళ్లు అవుతారు. ఆయనకు వయసు పెరిగినా సవాళు వెంటాడుతూనే ఉంటాయి. అయితే ఈ సవాళ్లను శ్రీకాంత్ఎలా ఎదుర్కొన్నాడనేది తెలియాలంటే సీజన్3వచ్చేవరకు ఆగాల్సిందే.

# కాలేజీలకు డుమ్మాకొట్టి ఆడిటోరియంలకు వెళ్లేదాన్ని : సాయిపల్లవి



తెలుగు, తమిళం, మలయాళ, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న నటీమణుల్లో ఒకరు సాయిపల్లవి. ఈ భామ తాను చదువుకున్న కోయం బత్తూరులోని ఎవిలా స్కూల్ వార్సికోత్సవాన్ని ముఖ్యఅతిథిగా హాజరైంది. ఈ సందర్భంగా తన చిన్ననాటి జ్ఞాపకాలను షేర్ చేసుకుంది. ఈవెంట్‌లో సాయిపల్లవి మాట్లాడుతూ.. నేనిక్కడికి రావడం చాలా ఆనందంగా ఉంది. కేవలం నా జ్ఞాపకాల వల్ల మాత్రమే కాదు.. నా స్కూల్ టైంలో ఎక్కువగా ఈ ఆడిటోరియంలోనే ఉండేదాన్ని. క్లాస్‌కు దుమ్మా కొట్టి.. ఇక్కడికొచ్చి డ్యాన్స్ చేసేదాన్ని. నేను చాలా ఇంటెలిజెంట్ స్టూడెంట్ నని మీరనుకుంటున్నారని నాకు తెలుసు. నేను కేవలం అటెండెన్స్ ఇచ్చేసి.. ఇక్కడే రోజంతా ప్రాక్టీస్ చేసేదాన్ని. కానీ అప్పుడు నాకా విషయం తెలియదు.. నాకిప్పుడు తెలిసిందేంటంటే.. నిజానికి నేనేం చేస్తున్నానో టీచర్లకు బాగా తెలుసు. వాళ్లు అలా చేయడం వల్ల చాలా యంగ్ ఏజ్‌లోనే నాకు స్టేజ్ ఫియర్ పోయింది. నేనిక్కడి దాకా వచ్చేందుకు నాకు సపోర్ట్‌గా నిలిచారంటూ చెప్పుకొచ్చింది. సోషల్ మీడియాలో ఆందోళన కలిగించే విషయాలు చాలా ఉన్నాయి. నేను చిన్నప్పుడు ఉన్నదానికంటే ఇప్పుడు చాలా ఎక్కువ విషయాలు మన దృష్టి మరల్చుతున్నాయి. మీరు నిజంగా ఎవరో తెలుసుకోవడానికి మీతో మీరు సంభాషించుకోవాలని సూచించింది సాయిపల్లవి. ఇష్టంగా డ్యాన్స్ చేయడం, మెడిసిన్ చేయడం, మంచి మనిషిగా ఉండటం అంటే ఏమిటో తెలుసుకోవడం, క్రమశిక్షణ వల్ల నాకు లభించిన ప్రతిదాన్ని నేను పొందుతాను. పిల్లలతో నా పంచుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఈ ఏడాది చివరలో మళ్లీ స్కూల్‌కు వస్తాను.. అని చెప్పింది సాయిపల్లవి.

# స్మోకింగ్ సన్నివేశాలపై హీరో సంచలన కామెంట్!


కోలీవుడ్ హీరో శివ కార్తికేయన్ అమరన్‌తో గ్రాండ్ విక్టరీ నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల రిలీజ్ అయిన ఆ సినిమా పాన్ ఇండియాలో భారీ విజయం సాధించింది. బాక్సాఫీస్ వద్ద 300 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. ఈ సినిమాతో శివ కార్తికేయన్ తెలుగు మార్కెట్ రెట్టింపు అయింది. కోలీవుడ్ లో స్టార్ హీరోల సరసన చేరిపోయాడు. ఇప్పుడా ఇమేజ్ ని బ్యాలెన్స్ చేస్తూ సినిమాలు చేయాల్సిన బాధ్యత అంతే ఉంది. దీనిలో భాగంగా స్టోరీల ఎంపిక విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఓ ఇంటర్వ్యూలో ధూమపానం సన్నివేశాల గురించి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసాడు. ఆఫ్ ది స్క్రీన్-ఆన్ ది స్క్రీన్ స్మోకింగ్ చేయను. కానీ దర్శకుడు స్మోకింగ్ సీన్ రాస్తే మాత్రం తప్పకుండా స్మోకింగ్ చేస్తా. కానీ అందుకు ఓ కండీషన్ ఉంది. నేను తాగే సిగరెట్టు ఆ సన్నివేశానికి న్యాయం చేసేలా ఉండాలి. స్మోకింగ్ అన్నది అక్కడ సీన్ బలంగా డిమాండ్ చేయాలి. అప్పుడే ఆ ఛాన్స్ తీసుకుంటాను. నా సినిమా చూడటానికి అన్ని వర్గాల ప్రేక్షకులు వస్తారు. ఫ్యామిలీ ఆడియన్స్ , పిల్లలు అంతా నా సినిమా థియేటర్లో ఉంటారు. నేను నటించే ఏ సీన్ అయినా వాళ్లకు అసౌకర్యం కలిగించకూడదు. అవసరం లేకున్నా స్మోకింగ్ సన్నివేశాలు అతికించినట్లు ఉంటే? మాత్రం ఆ సన్నివేశాల్లో స్మోకింగ్ చేయనని నిర్మొహ మాటంగా చెప్పేస్తాను. ఆవిషయంలో దర్శకులను నొప్పించకుండా నో చెబుతాను. అలాగని వాళ్ల క్రియేటివిటీకి అడ్డు తగలను. వాళ్లకు ఇవ్వాల్సిన స్వేచ్ఛ ఇస్తాను అని అన్నారు.



స్మోకింగ్ సన్నివేశాలకు చాలా మంది స్టార్ హీరోలు దూరంగానే ఉంటారు. కెరీర్ ఆరంభంలో నటుడిగా ఎదిగే సమయంలో సూపర్ స్టార్ మహేష్ కూడా స్మోకింగ్ సన్నివేశాల్లో నటించేవారు. కాలక్రమంలో అలాంటి సన్నివేశాలకు స్వస్తి పలికారు. చాలా కాలం తర్వాత మళ్లీ గుంటూరు కారంలో బీడీ తాగే సన్నివేశంలో నటించారు. అది ఒరిజిన్ బీడీ కాదు. అదో ఆయుర్వేదిక్ బిడీ. ఆ బీడికి తాగడానికి కూడా మహేష్ ని త్రివిక్రమ్ చాలా సేపు ఒప్పించాల్సి వచ్చింది.

# ప్రతిదాన్ని చివరిగా భావించే దశలో ఉన్నా : సమంత

తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో స్టార్ నటి సమంత ఒకరు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో వచ్చిన సిటాడెల్ వెబ్ ప్రాజెక్ట్‌తో బిజీగా మారిన ఈ బ్యూటీ.. విడుదల తర్వాత రిలాక్సేషన్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. ఇప్పుడు మళ్లీ చాలా కాలం తర్వాత బిజీగా మారిపోయారు. వరుస ఈవెంట్స్‌లో పాల్గొంటూ అభిమానులను అలరిస్తున్నారు. అయితే, జీవితంలో ప్రతి దాన్ని చివరిదిగా భావించే దశలో తాను ఉన్నానని సామ్ తాజాగా తెలిపారు. ఈ మేరకు ఓ ఆంగ్ల మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సంద ర్భంగా సామ్ మాట్లాడుతూ.. సాధారణంగా ఉండే సినిమాలను ఎన్నో అంగీకరిం చొచ్చన్నారు. తాను మాత్రం కచ్చితంగా ప్రేక్షకులపై ప్రభావాన్ని చూపే వాటినే ఎంపిక చేసుకుంటున్నట్లు తెలిపారు. వంద శాతం నమ్మితేనే ఆ పాత్రలను చేస్తానని, లేకపోతే చేయలేనని తెలిపారు. సవాలుగా అనిపించే పాత్రలనే ఎంపిక చేసుకుంటున్నట్లు వెల్లడించారు. రాజ్ అండ్ డీకే ఎక్కువగా సవాలుగా అనిపించే పాత్రలనే రూపొందిస్తున్నారని.. వారి తో వర్క్ చేయడం తనకు ఎంతో సంతృప్తిగా ఉంటుందని సామ్ చెప్పు కొచ్చా రు. గొప్ప సినిమాలో నటించాననే ఫీల్ రాకపోతే వర్క్ చేయలేనని సామ్ వివరించారు. విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించ లేదు. ప్రస్తుతం తన కొత్త వెబ్ సిరీస్ వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది.



Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330